# సందేహాలు? సమాధానాలు!!

నిర్వహణ: **శ్రీ సముద్రాల లక్ష్మణయ్య,** తిరుపతి.

**ప్రశ్న?**

**శ్రీవారి వక్షఃస్థల లక్ష్మిని పూజించే వరాహ పురాణాంతర్గత లక్ష్మీ చతుర్వింశతి నామాలు పూర్తిగా తెల్పండి?**

ఎన్.వి. సుబ్బారావు, విజయనగరం.

సమాధానం

వరాహపురాణంలోని భూగోళోపాఖ్యానంలో ధరణీ వరాహ సంవాద ఘట్టంలో దేవతలు లక్ష్మీదేవిని స్తుతించిన సందర్భం వస్తుంది. ఈ స్తుతిలో శ్రీలక్ష్మీ నామావళి పేర్కొన బడింది.

ఈ క్రింది శ్లోకాలలో ఆ నామావళి ఉన్నది.

నమః శ్రియై లోకధాత్ర్యై
బ్రహ్మ మాత్రే నమో నమః
నమస్తే పద్మనేత్రాయై
పద్మ ముఖ్యై నమో నమః
ప్రసన్న ముఖ పద్మాయై
పద్మ కాంత్యై నమో నమః
నమో బిల్వ వనస్థాయై
విష్ణు పత్న్యై నమో నమః
విచిత్ర క్షౌమధారిణ్యై
పృథుశ్రోణ్యై నమో నమః
పక్వ బిల్వ ఫలాపన
తుంగస్తన్యై నమో నమః
సురక్త పద్మ పత్రా భ
కర పాదతలే శుభే
సరత్నాంగదకేయూర
కాంచీ నూపుర శోభితే
యక్ష కర్దమ సంలిప్త
సర్వాంగే కటకోజ్జ్వ లే
మాంగల్యా భరణై శ్చిత్రైః
ముక్తాహారైర్వి భూషితే
తాటంకై రవతం సైశ్చ
శోభమాన ముఖాం బుజే
పద్మహస్తే నమస్తుభ్యం
ప్రసీద హరివల్లభే
ఋగ్యజుస్సామ రూపాయై
విద్యా యై తే నమో నమః
ప్రసీదాస్మాన్ కృపాదృష్టి
పాతై రాలోక యాబ్ధి జే
యేదృష్టా తే త్వయా బ్రహ్మ
రుద్రేంద్రత్వం సమాప్నుయుః.

శ్రీ వేంకటాచల మాహాత్మ్య గ్రంథములోని 559 వ పుటలో ఈ నామాలను 22 గానే పేర్కొన్నారు. పై శ్లోకాలలో నాల్గవ శ్లోకంలోని 'శుభే', అన్న సంబోధనను వారు ఒక ప్రత్యేక నామంగా లెక్కించలేదు. అలాగే ఏడవ శ్లోకంలోని 'అబ్ధిజే' అన్న పదాన్ని గూడా వారు పరిగణించలేదు. ఈ రెండు నామాలను కలుపుకొంటే మొత్తం ఇరువది నాల్గు నామాలు అవుతాయి.

ఇందులో మొదటి పండ్రెండు నామాలు చతుర్థీ విభక్త్యంతాలుగా, తరువాతి తొమ్మిది నామాలు సంబోధనాంతాలుగా, ఆపైరెండు నామాలు వరల చతుర్థ్యంతాలుగా, చివరిది సంబోధనాంతంగా శ్లోకాలలో సమకూర్చ బడ్డాయి.

అన్నింటినీ ప్రథమాంతాలుగా గ్రహిస్తే 1) శ్రీః, 2) లోకధాత్రి, 3) బ్రహ్మమాతా, 4) పద్మనేత్రా, 5. పద్మముఖీ, 6) ప్రసన్న ముఖ పద్మా, 7) పద్మకాంతిః, 8) బిల్వవనస్థా, 9) విష్ణుపత్నీ, 10) విచిత్ర క్షౌమధారిణీ, 11) పృథుశ్రోణి, 12) పక్వబిల్వ ఫలాపీన తుంగస్తనీ, 13) సురక్త పద్మ పత్రా భకర పాదతలా, 14) శుభా, 15) సరత్నాంగద కేయూర కాంచీ నూపుర శోభితా, 16) యక్ష కర్దమ సంలిప్త సర్వాంగా, 17) కటకోజ్జ్వలా, 18) మాంగల్యా భరణైశ్చిత్రైర్ముక్తావళిరైర్వి భూషితా, 19) తాటంకై రవతంసైశ్చ శోభమాన ముఖాంబుజా, 20) పద్మహస్తా, 21) హరివల్లభా, 22) ఋగ్య జుస్సామ రూపా, 23) విద్యా, 24) అబ్ధిజా అని ఇరువది నాలుగు నామాలు సిద్ధిస్తాయి.